# హైబ్రిడ్ మహానాడును చరిత్రాత్మక విజయంగా మార్చాలి: ప్రత్తిపాటి పుల్లారావు

## చంద్రబాబు అనుభవం -- లోకేశ్ ఆలోచనల సమన్వయంతో మహానాడుకు భారీ స్పందన తీసుకురావాలని పిలుపు

చిలకలూరిపేట , పెన్ పవర్, మే 25 : చిలకలూరిపేట : త్వరలో నిర్వహించనున్న హైబ్రిడ్ మోడల్ మహానాడును ప్రత్యక్ష మహానాడును తలదన్నే స్థాయిలో విజయవంతం చేయాలని స్థానిక శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ పిలుపునిచ్చారు. పార్టీ అధినాయకత్వం తనకు కేటాయించిన జోన్ పరిధిలోని ఎమ్మెల్యేలతో సోమవారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు తో కలిసి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు, నరసాపురం, రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని శాసనసభ్యులతో మహానాడు ఏర్పాట్లు, పార్టీ సమన్వయం, క్షేత్రస్థాయి కార్యకలాపాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గాల్లోని క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్, యూనిట్ ఇన్‌చార్జులు, పార్టీ శ్రేణులతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుని మహానాడును విజయవంతం చేసేలా కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. అధినాయకత్వం సమయానుకూలంగా తీసుకున్న నిర్ణయం ఫలితమే హైబ్రిడ్ మోడల్ మహానాడు నిర్వహణ అని, దీని ప్రభావం తెలుగుజాతికి చిరస్థాయిగా గుర్తుండేలా అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అనుభవం, యువనేత ఆలోచనల సమన్వయంతో పార్టీ శ్రేణులకు పసుపు పండుగ వాతావరణాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారు. టెలికాన్ఫరెన్స్ అనంతరం ప్రత్తిపాటి పుల్లారావు, పల్లా శ్రీనివాసరావు తదితర ప్రధాన నాయకులతో కలిసి కేంద్ర కార్యాలయంలో కొనసాగుతున్న వర్చువల్ మహానాడు



ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై పలు సూచనలు చేస్తూ, ప్రతి అంశంలో సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించినట్లు తెలిసింది.

# పేటలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన సీఐ రమేష్

చిలకలూరిపేట , పెన్ పవర్, మే 25 : చిలకలూరిపేట : మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీన పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రత్తిపాటి గార్డెన్స్‌లో 43వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లను పట్టణ సీఐ రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది (2025) జరిగిన శిబిరానికి దాదాపు 8,000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న బాధితులు హాజరయ్యారని, ఈ సంవత్సరం అంతకంటే ఎక్కువ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ శిబిరానికి వచ్చే వారిలో ఎక్కువ మంది వృద్ధులు, షుగర్ వ్యాధిగ్రస్తులు మరియు వివిధ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉంటారు కాబట్టి, వారంతా ఉదయమే అల్పాహారం టిఫిన్ చేసి ప్రశాంతంగా శిబిరానికి రావాలని సీఐ రమేష్ సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు వీలుగా టెంట్లు, కూలర్లు, ఏసీల వంటి అన్ని రకాల సదుపాయాలను ప్రాపర్ గా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే వచ్చిన వారికి మధ్యాహ్న భోజన వసతితో పాటు, ఎప్పటికప్పుడు మజ్జిగ సరఫరా కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగుతుందని, ప్రజలందరికీ వైద్య పరీక్షలు పూర్తి చేయడం జరుగుతుందని



ఆయన హామీ ఇచ్చారు. కాబట్టి ప్రజలు ఎవరూ కంగారు పడకుండా, ఒకేసారి గుంపులుగా వచ్చి తొక్కిసలాట వంటి పరిస్థితులకు తావివ్వకుండా, విడతల వారీగా ప్రశాంతంగా వచ్చి వైద్యసేవలనువినియోగించుకోవాలని కోరారు. పోలీస్ శాఖ తరపున కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎస్సైలు సోమేశ్వరరావు, సైదా, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గుండపల్లి ఎంప్లాయిస్ హెల్పింగ్ హ్యాండ్స్ పవిత్ర ఖురాన్ గ్రంథముల పంపిణీ






నకరికల్లు పెన్ పవర్, మే, 25 పల్నాడు జిల్లా నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో " మిఫ్తా హోల్ బనాత్ నిస్వాన్ " మదర్సా లో ఖురాన్ పూర్తిచేసిన 15 మంది విద్యార్థులకు ఖురాన్ చదవబోతున్న 15 మంది విద్యార్థులకు అల్లా దయవల్ల గుండ్లపల్లి ఎంప్లాయిస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ద్వారా 30 ఖురాన్ లు, 30 రిహేల్స్ ,15 జానీ మాస్లు, మదర్సా జల్సా లో ఆధ్యాత్మిక పండితుల కమిటీ సభ్యుల చేతులపై విద్యార్థులకు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమమునకు గుండ్లపల్లి ఎంప్లాయిస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ గ్రూప్ అమౌంట్ తో పాటు పర్సనల్ అమౌంట్ ఇచ్చిన గ్రూప్ ప్రెసిడెంట్ చందా మీరా 6000/- రూపాయలు, షేక్ జమానుల్లా లేబర్ బీడీ కంపెనీ ఓనర్ నెల్లూరు 5000/- , బండ సైదా (లేట్) 500/- , షేక్ జాన్ సైదా =ం:500/-, సయ్యద్ నాగులు500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ గౌరవ సభ్యులు చందా మీరా, షేక్ మస్తాన్వలి , అడవి మహమ్మద్ జానీ, ముప్పాళ్ళ సుభాని, ముజావర్ జానీ, గండు మస్తాన్వలి , దాచేపల్లి రహీం, నకరికంటి బడేసా , గుత్తికొండ నాగుల్ మీరా, గుత్తికొండ రఫీ, జమాల్ అల్లా బక్స్ , మాచర్ల బుడే , చిక్లీ జానయ్య, కరాలపాటి సైదావలి మరియు గ్రామ పెద్దలు డాక్టర్ చింతపల్లి ఫకీర్ అహ్మద్, చింతపల్లి హుస్సేన్ , జల్సా ముఖ్య అతిథులు హజరత్ మౌలానా ముఫ్తీ సాహెబ్ ఖస్మి , మౌలానా ముఫ్తీ షేక్ మొహమ్మద్ సాహెబ్ ఖస్మి, హాఫిజ్ షేక్ అబ్దుల్లా సాహెబ్, జనాబ్ మహమ్మద్ రిబాజ్ సాహెబ్, హాఫిజ్ షేక్ ముస్తఫా సాహెబ్ , షేక్ అబ్దుల్ రహీం, చింతపల్లి ఆదం షఫీ, చింతపల్లి రఫీ, మదర్సా మెయింటెనెన్స్ టీచర్ బాజీ షేక్ బషీరా, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒక పేద కుటుంబ ఆడపిల్ల పెళ్లికి గుండ్లపల్లి ఎంప్లాయిస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం.





నకరికల్లు పెన్ పవర్, మే, 25 పల్నాడు జిల్లా నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో ఒక పేద కుటుంబానికి చెందిన షేక్ చిన్న జానీ హోంగార్డు (లేటు) భార్య నజీమున్ సంతానం ఇద్దరుపిల్లలు ఒక ఆడపిల్ల, మగ పిల్లవాడు, ఆడపిల్ల పెళ్లి సందర్భంగా గుండ్లపల్లి ఎంప్లాయిస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ కు ఆర్థిక సహాయం కోరగా గ్రూప్ ప్రెసిడెంట్ చందా మీరా సమక్షంలో వివాహ ఖర్చులకు కొంత ఆర్థిక సహాయం గా 10 వేల రూపాయలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ గౌరవ సభ్యులు చందా మీరా, షేక్ మస్తాన్ వలి, అడవి మహమ్మద్ జానీ, ముప్పాళ్ళ సుభాని, ముజావర్ జానీ, గండు మస్తాన్వలి , దాచేపల్లి రహీం, నకరికంటి బడేసా , గుత్తికొండ నాగుల్ మీరా, గుత్తికొండ రఫీ, జమాల్ అల్లా బక్స్ , మాచర్ల బుడే , చిక్లీ జానయ్య, కరాలపాటి సైదావలి, గ్రామ పెద్దలు

# రేషన్ బియ్యం అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

కావలి పెన్ పవర్, మే, 25 :రేషన్ బియ్యం అక్రమంగా తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్‌డిఓకి అర్జీ అందచేసారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కావలి కేంద్రంగా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలించేవారిపై రెవెన్యూ అధికారులు చిన్నచిన్న కేసులు పెట్టి లేదా అధికార పార్టీ వారు చెప్పారని వదిలిపెడుతున్నారని అన్నారు. గ్రామాలలో రేషన్ దుకాణాల వద్ద బియ్యంను పేదవర్గాల వారికి ఆశచూపి బియ్యంను సేకరించి ఒక మండలానికి రెండు లారీలు రాగా రైస్ మిల్లులకు తరలిస్తున్నారని అన్నారు. ఆ విధంగా ప్రతి మండలం నండి ప్రభుత్వ రేషన్ దుకాణాల నుంచి సేకరించి రైస్ మిల్లర్లు



కొందరు కోట్ల రూపాయిలు గడిస్తున్నారని అన్నారు. ఇటీవల జలదంకి మండలంలోని రైస్ మిల్లు వద్ద రేషన్ బియ్యం దొరికినాకూడా ప్రభుత్వం కేసులు పెట్టడం లేదు. కేవలం 6ఏ కేసులు పెట్టి సమాధానం లేకుండా ఉంటున్నారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు చెప్పారని అంటున్నారు. పేదల నోటికూడ ముద్ద తీస్తున్నారని అన్నారు. బియ్యం రాష్ట్రాలు దాటి దేశాలకు కూడా వెళ్ళుతున్నాయి. అక్రమంగా బియ్యం తరలించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిపై నాన్ బెయిల్‌బుల్ కేసులుపెట్టి జైలులో పెట్టాలని తెలిపారు. కఠిన చర్యలు తీసుకునేదాకా అక్రమ రవాణా ఆగదని అన్నారు. బియ్యం దొరికితే నాయకులు వాలిపోతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, కొమ?మరి ముక్కు మోహన్‌రావు, దయాకర్, మారు బోయిన భాస్కర్, క్ష్మి నర్సు, లక్ష్మయ్య అనేకమంది పాల్గొన్నారు.

# మూడు నెలల్లో 'ఎన్టీఆర్ ప్లాట్స్' లే-అవుట్ పనులు పూర్తి: నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

## లే-అవుట్ పర్యవేక్షణకు వారానికి రెండు రోజులు జమ్మలపాళెం వస్తా



కావలి పెన్ పవర్, మే, 25 ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం జమ్మలపాళెంలోని 'నుడా' (నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) లే-అవుట్ పనులను రాబోయే మూడు నెలల్లోనే పూర్తి చేస్తామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ దాదాపు 98 ఎకరాల్లో లే-అవుట్ వేయగా, అందులో మధ్యలో ఉన్న 19 ఎకరాల భూమి ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన ఒకటిన్నర సంవత్సర కాలంగా ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆర్‌డీఓ, జాయింట్ కలెక్టర్లకు చెబుతూనే ఉన్నానని,

తాజాగా వచ్చిన కొత్త ఆర్‌డీఓకు కూడా దీనిపై గట్టిగా ఆదేశాలు ఇచ్చానని తెలిపారు. ఈ పెండింగ్ భూమి కూడా కలిస్తేనే లే-అవుట్ మొత్తం అందంగా మారుతుందని పేర్కొన్నారు.

# తెలుగుదేశం మహానాడు విజయవంతం చేయాలి

అమలాపుర పెన్ పవర్, మే, 25 మే 25 :తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు-2026' పండుగ కార్యక్రమాలను విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 27, 28వ తేదీలలో మహానాడు మహోత్సవాన్ని హైబ్రిడ్ పద్ధతిలో, క్లస్టర్ల వారీగా నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు సమన్వయంతో ముందుకు. నియోజకవర్గ శాసనసభ్యులు, ఇన్‌ఛార్జ్‌లు, కో-కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షుల పర్యవేక్షణలో.. క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయి. పార్టీ శ్రేణులన్నీ ఒక తాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేయాలని ఆయన కోరారు. "తెలుగుదేశం పార్టీ పండుగ అయిన మహానాడులో జిల్లాలోని



నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉపాధి కూలీలకు హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ వ్యాధుల పరీక్షలు



విజయనగరం కోట : పెన్ పవర్, మే, 25 ఉపాధి హామీ కూలీలకు హెచ్ఐవి, ఎయిడ్స్ సుఖ వ్యాధి పరీక్షలను ఐ సి టి సి సిబ్బంది నిర్వహించారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొండకారకం గ్రామంలో మొబైల్ ఐ సి టి సి ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, టీబీ, బిపి వ్యాధులపై అవగాహన కల్పించి రక్త పరీక్షలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ కూడా హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన కలిగి ఉండాలని రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు.

